నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 17 | బుధవారం, 17 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## 18న మంత్రివర్గ సమావేశం



హైదరాబాద్: వాస్తవ తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 18న జరగనుంది. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్ష?తన జరుగుతుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఎజెండాను ఖరారు చేసే పనిలో అధికారులు ఉన్నారు. అయితే తొలి సారిగా మంత్రివర్గ సమావేశాన్ని పేపర్లు లేకుండా నిర్వహించాలని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. దీనితో ఇ-క్యాబినెట్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అజెండాను కూడా మంత్రులకు మెయిల్స్ ద్వారానే పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది. మంత్రివర్గ సమావేశంలో అధికారులు కూడా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లకు సంబంధించి ఎలాంటి పేపర్లు వాడకుండా, మంత్రులకు వాటిని ముందుగానే మెయిల్ ద్వారా పంపే ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. క్యాబినెట్‌లో చర్చించే మరికొన్ని అంశాలను సమావేశ సమయంలో మంత్రులకు పెన్‌డ్రైవ్ ద్వారా అందించాలని భావిస్తున్నారు. ఈ పద్ధతి ఇక్కడ సక్సెస్ అయితే, ఇక అన్ని ప్రభుత్వ సమావేశాలను ఇదే పద్ధతిలో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సీఎస్ రామకృష్ణారావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

## బాల్య వివాహం బతుకు ఆగంపై రాష్ట్రవ్యాప్త పోరు



హైదరాబాద్: వాస్తవ తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక అడుగు వేసింది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నిరోధం వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పని చేస్తున్న తరుణి స్వచ్ఛంద సంస్థతో మహిళా, శిశు సంక్షేమ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఒఝా, తరుణీ ఫౌండర్స్ మమతా రఘువీర్, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాటాడుతూ, బాల్య వివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, అది బాలికల భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం, ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. బాల్య వివాహం-బతుకు ఆగం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సోషల్ మీడియా కేంద్రంగా ఈ ప్రచారం మరింత విస్తృతంగా జరగాలన్నారు. బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల నివారణకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. ఇప్పుడు తరుణి వంటి అనుభవజ్ఞ సంస్థ సహకారంతో ఈ ప్రయత్నాలను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కల్పించనున్నట్టు వివరించారు. తరుణి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల తగ్గింపునకు సాంకేతిక సహకారం, అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## విదేశాల్లో తెలంగాణ బియ్యానికి ఫుల్ డిమాండ్



హైదరాబాద్: వాస్తవ తెలంగాణ దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లోనూ అద్భుతమైన డిమాండ్ ఉన్న ఎనిమిది రకాల మేలురకం వరి వంగడాల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్ష?తన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. అందులో మంత్రులు డి. శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగుపై సబ్ కమిటీ లోతుగా చర్చించింది. రైతులకు లాభదాయకం, ఎగుమతులకు అనుకూలమైన బీపీటీ-5204, తెలంగాణ సోనా(ఆర్ఎన్ఆర్ 15048), కేఎన్ఎమ్-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ, డబ్ల్యూజీఎల్962, డబ్ల్యూజీఎల్ 44, జేజీఎల్ 1798 రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు సబ్‌కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. మార్కెట్లో ఆ బియ్యానికి విపరీత డిమాండ్ ఉందనీ, ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వివరించారు. తెలంగాణ నుంచి విదేశాలకు ఎగుమతి చేయడానికి 8 రకాలు అత్యంత అనుకూలమైనవనీ. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని విడమర్చి చెప్పారు. ఆ రకం పంటలను సాగు చేయడానికి మార్కెట్లో విత్తనాల కొరత అస్సలు లేదనీ, సాగును విస్తృతం చేయడం సులువని వివరించారు.



## పరపతిలేని.. ప్రాంతీయం!

### లోకల్ పార్టీలకు కష్టకాలం

**ఒక్క ఓటమి వస్తే.. అంతా తారుమారు**

- ఆపసోపాలు పడుతున్న ఆప్, టీఎంసీ, అకాలీదల్
- రెబల్స్ గండంలో బీఎస్పీ, శివసేన, ఏజీపీ, బిజు జనతా దళ్, ఎన్సీపీ
- నానాటికీ స్థానిక పట్టు కోల్పోతున్న పార్టీలు
- అధికారంలో ఉంటే జోష్.. లేకుంటే మటాష్
- మనగడ కోసం జాతీయ పార్టీలతో తప్పని పొత్తులు

భారత దేశం అంటేనే భిన్న ప్రాంతాలు.. భిన్న మతాలు.. భిన్న ఆచారాలు.. అందుకే ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా ఆయా చోట్ల ప్రాంతీయ పార్టీలు వచ్చాయి. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. మరో పదేళ్లకు దేశంలో ప్రాంతీయ పార్టీలు వచ్చాయి. అంటే వాటిని ప్రజల ఆకాంక్షగానే చూడాలని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. జాతీయ స్థాయిలో సమాఖ్యగా కేంద్ర ప్రభుత్వం ఉన్నా.. రాష్ట్రాల్లో ప్రజల మనోభావాలకు తగినట్లుగా ప్రాంతీయ పార్టీలు ఏర్పాటు కావడం సహేతుకమే అన్న వాదన కూడా ఉంది. అయితే.. ఇప్పటికి ఆరున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు అయిన ప్రాంతీయ పార్టీలు ఇపుడు క్రమంగా మనుగడ కోల్పోతున్నాయని వర్తమానంలో సాగుతున్న పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

5

## విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యం

వాస్తవ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం వెల్లడించారు. ఏ విద్యార్థి ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని, పౌష్టికాహారం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి విద్యలో రాణిస్తారని చెప్పారు. డ్రాప్ అవుట్స్‌ను జరుగుతోందన్నారు.



ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బ్రేక్ ఫాస్ట్ అండ్ మిల్క్' పథకాన్ని సోమవారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంత్రి అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 29 లక్షల మంది విద్యార్థులకు ఈ అల్పాహార పథకాన్ని అందజేస్తామని తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పెంచడానికి 'బడి బాట' కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఏడాదికి దాదాపు రూ. 720 కోట్లు ఖర్చు చేస్తుందని, ఇందులో అల్పాహారం కోసం రూ. 540 కోట్లు, పాల పంపిణీ కోసం రూ. 180 కోట్లు కేటాయించారని అన్నారు. ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. మన్నా ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమం అమలు

**హైదరాబాద్ జిల్లాలో మొదటి దశ**

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 672 ప్రభుత్వ పాఠశాలల్లో 93,501 మంది విద్యార్థులు ఉండగా, మొదటి దశలో 45 పాఠశాలలను ఎంపిక చేసినట్టు మంత్రి తెలిపారు.

దీని ద్వారా తొలి విడతలో 12,437 మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, మన్నా ట్రస్ట్ సీఈవో లీనా జోసెఫ్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య, ఆర్డీవో సాయిరాం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**వారంతపు అల్పాహార మెనూ**

విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన అల్పాహారంతోపాటు పాలు లేదా రాగి జావను అందించనున్నారు. సోమవారం: దోసె -- చట్నీ / చపాతీ -- కూర ం పాలు మంగళవారం: రెండు మిల్లెట్ ఇడ్లీలు -- సాంబార్ ం రాగి జావ బుధవారం: రెండు పూరీలు -- ఆలూ కుర్మా ం పాలు గురువారం: రెండు మిల్లెట్ ఇడ్లీలు -- సాంబార్ ం రాగి జావ శుక్రవారం: మిల్లెట్ ఉప్మా / పొంగల్ -- చట్నీ ం పాలు శనివారం: రెండు బోండాలు -- చట్నీ ం రాగి జావ అందిస్తారు.

# లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

**రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్** ఈ నెల 20న నిర్వహించనున్న రెండో జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన తగాదాలు, కుటుంబ, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. చిన్నచిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు."రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.తమ కేసుల్లో రాజీ కావాలనుకునే వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్నేహపూర్వక వాతావరణంలో వివాదాలను ముగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వం స్థలాని కాపాడాలి కనే ప్రకాష్ డిమాండ్




**వాన్తవ తెలంగాణా డైలీ న్యూస్.** ఓల్డ్ బోయిన్పల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు స్వా చేస్తున్నారని భూ కబ్జాదారులు స్టే ఆర్డర్ తెచ్చామంటూ సొంత భూములంటూ వాటిని ఆక్రమించుకుంటున్నారని గుండాలతో రౌడీలతో పరిసర ప్రాంతాలను ఉద్రిక్తతలుగా మారుస్తున్నారని బిజెపి బిజెవైఎం నాయకుడు కన్నెప్రకాష్ ఆరోపించారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పార్కులు పేదవారికి ఇల్లు కట్టించేందుకు ప్రభుత్వం ఇలాంటి భూమిని సద్వినియోగం చేయాలని ఖాళీగా వదిలేయడం వల్ల ఆక్రమ దారులను ప్రోత్సహించినట్టు అవుతుందని ఆయన అన్నారు మానసిక వికలాంగులకు దివ్యాంగులకు ఉపయోగపడేలా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పార్కుగా మార్చే వారికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అక్షరమే అభివృద్ధికి తొలి అడుగు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మంబాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అక్షరాల ప్రాముఖ్యతను వివరించి, వారి చేత తొలి అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి జీవితంలో అక్షరాభ్యాసం ఒక కీలక మైలురాయి అని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందించారు. పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడగా, విద్యార్థులు ఉత్సాహంగా అక్షరాభ్యాసంలో పాల్గొని తమ విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, ప్రీ ప్రైమరి పాఠశాల ఉపాధ్యాయిని గంగోజిపేట రూప, శ్రీనివాస్ శర్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ ఇస్తారి గంగ, వార్డు సభ్యులు ఇస్తారి బాస్కర్, కొండని నీలవతి, సంపంగి మౌనిక, మరియు అశోక్ చారి కంజర్ల వేంకటస్వామి, మీసాలబాబు, తదీతరులు పాల్గోన్నారు.

# పోలీసుల ఆరోగ్యమే ప్రజాసేవలకు బలం

- ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు
- మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్,** ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఆక్సిస్ బ్యాంక్ సహకారంతో యశోద ఆస్పత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చున్నారు.శిబిరంలో పోలీసు సిబ్బందికి రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. విధుల ఒత్తిడి, అనియతమైన పని వేళల కారణంగా పోలీసు సిబ్బంది ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని ఎస్పీ తెలిపారు.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, సరిపడా విశ్రాంతి తీసుకోవడం వంటి అలవాట్లు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ధూమపానం, మద్యపానం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని సానుకూల దృక్పథంతో ఎదుర్కోవాలని, అవసరమైతే సహచరులు, కుటుంబ సభ్యులు లేదా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పంచుకోవాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటేనే కుటుంబానికి, శాఖకు, సమాజానికి మరింత మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఆక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు, యశోద ఆస్పత్రి వైద్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దాహంతో జీడిమెట్ల... నిద్రలో వాటర్‌బోర్డు!

**కుత్బుల్లాపూర్ కి నీళ్లు కరువు... అధికారులకు పట్టదా?**

**రోజురోజుకూ ముదురుతున్న తాగునీటి సంక్షోభం**

**లక్షల జనాభా కలిగిన ప్రజలకు వారానికి ఒక్కసారే తాగునీటి సరఫరా**

**నీరు లేకున్నా బిల్లుల వసూళ్లు.. ట్యాంకర్ల వ్యాపారంపై అనుమానాలు**







**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతుండటంతో లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరా పెరగకపోవడంతో అనేక కాలనీల్లో నీటి కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో జీడిమెట్లలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిమెట్ల సర్కిల్ పరిధిలో ప్రస్తుతం చాలా జనాభా నివసిస్తున్నారూ దానికి తగ్గ స్థాయిలో నీటి సరఫరా జరగడం లేదని పేర్కొన్నారు. దీంతో అనేక కాలనీల్లో వారానికి ఒక్కసారి మాత్రమే తాగునీరు అందుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి వ్యక్తికి రోజుకు 130 లీటర్ల తాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితుల్లో కనీస అవసరాలు కూడా తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలోనే ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు పెరగడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీలు, పాత మోటార్లు, సిబ్బంది కొరత, నిర్వహణ లోపాలు నీటి సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆరోపించింది. లక్షల రూపాయలు చెల్లించి నీటి కనెక్షన్లు పొందిన వినియోగదారులకు సరైన సరఫరా అందడం లేదని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రోజుకు కనీసం ఒక కోటి లీటర్ల అదనపు తాగునీటిని సరఫరా చేయాలని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కనీసం 14 ఎంజీడీ నీటి కేటాయింపునకు అవసరమైన ట్రాన్స్‌మిషన్ అలొకేషన్ ఆర్డర్ (టీఏఓ) మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, పైప్‌లైన్ లీకేజీలు, పంపింగ్ వ్యవస్థలోని లోపాలను తక్షణమే సరిచేయాలని కోరారు.

తాగునీటి సమస్యను అత్యవసర అంశంగా పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించిన మిషన్ భగీరథను నిర్వీర్యం చేసి ప్రజలను కష్టాలలోకి నెట్టారని ఆరోపించారు, వెంటనే తాగునీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వైభవంగా శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**అయ్యప్ప ఆలయ రజతోత్సవాల్లో ప్రత్యేక పూజలు.. భక్తుల రద్దీ..**








**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్ :-** మెదక్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో జరుగుతున్న రజతోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ పూజారి అశోక్ దంపతులు కల్యాణ తంతును నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్ర హవనం, సౌందర్యలహరి పారాయణం, హోమ కార్యక్రమాలు చేపట్టారు.చుంచనకోటకు చెందిన నారసింహ గురుస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన భువనేశ్వరి చక్రి భజన భక్తులను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవకుడు వైద్య రాజు, వేద పండితులు వైద్య శ్రీనివాస్, వైద్య మణికంఠ, నాగరాజు శర్మ, ఆదిత్య వర్ధన్ శర్మతో పాటు ఆలయ బాధ్యులు పాల్గొన్నారు.

# కబ్జాపై కొరడా..!

- కేసులు, నోటీసులను బేఖాతరు చేసిన ఆక్రమణదారులు
- గాజులరామారం సర్వే నెం.79లో భారీ కూల్చివేతలు
- ప్రొక్లైనర్ అడ్డుకునే యత్నం.. పోలీసుల జోక్యం
  ప్రహరీ గోడ, పునాదుల తొలగింపుతో ప్రభుత్వ భూమి స్వాధీనం
- బండరాయితో అధికారులను బెదిరించిన ఫిరోజ్ ఖాన్
- హైడ్రామా మధ్య స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తరలింపు
- ప్రభుత్వ భూముల ఆక్రమణను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్న రెవెన్యూ అధికారులు







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై రెవెన్యూ యంత్రాంగం కొరడా ఝళిపించింది. గాజులరామారం పరిధిలోని సర్వే నంబర్--79లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వ్యవహారంలో సోమవారం భారీ కూల్చివేతలు నిర్వహించారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య జరిగిన ఈ చర్యలు స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. రెవెన్యూ శాఖ అధికారుల వివరాల ప్రకారం, ప్రభుత్వ భూమిగా నమోదైన స్థలంలో ఫిరోజ్ ఖాన్ అక్రమంగా ప్రహరీ గోడతో పాటు నిర్మాణాలకు సంబంధించిన పునాదులు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ నెల 13న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.అయినప్పటికీ ఆక్రమణదారులు కేసులు, నోటీసులను బేఖాతరు చేస్తూ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగించడంతో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. సోమవారం ఉదయం కూల్చివేతల కోసం ప్రొక్లైనర్ యంత్రం సంఘటనా స్థలానికి చేరుకోగానే పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.అధికారులు ఎంతగా వారించినా వినకుండా ఫిరోజ్ ఖాన్ బండరాయిని చేతబట్టి ప్రొక్లైనర్ డ్రైవర్‌తో పాటు రెవెన్యూ అధికారులను బెదిరించేందుకు ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులు కూడా కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ప్రొక్లైనర్ యంత్రంపై రాళ్లు విసిరి గందరగోళ పరిస్థితులు సృష్టించారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పరిస్థితి అదుపు తప్పే అవకాశముండటంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగి అక్కడున్న వారిని నియంత్రించారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిని అదుపులోకి తీసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం పోలీసుల రక్షణ నడుమ రెవెన్యూ అధికారులు తమ చర్యలను కొనసాగించారు.ఈ హైడ్రామా మధ్య ఫిరోజ్ ఖాన్ ఒక్కసారిగా స్పృహ కోల్పోయి కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయనను సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ అధికారులు వెనక్కి తగ్గకుండా కూల్చివేతలను పూర్తి చేశారు.పోలీసుల పహారా నడుమ ప్రహరీ గోడతో పాటు నిర్మాణ పునాదులను పూర్తిగా తొలగించారు. కూల్చివేత ప్రక్రియ ముగిసే వరకు జీడిమెట్ల ఎస్‌ఐలు ప్రేమ్ సాగర్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు కొనసాగింది.

**ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ లేదు : ఆర్ఐ ఖలీం**

ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖలీం స్పష్టం చేశారు. "అధికారిక రికార్డుల ప్రకారం ఈ స్థలం ప్రభుత్వానికి చెందినది. ప్రభుత్వ ఆస్తులను కాపాడటం మా బాధ్యత. ఎంతటి వారైనా ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఆయన హెచ్చరించారు.

# రెడీమిక్స్ లారీ డ్రైవర్‌కు రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** శంషాబాద్: శంషాబాద్ ఏరియాలోని "కే ఎన్ ఆర్ రెడీమిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ" లో లారీ డ్రైవర్ గా సోను అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు డిసెంబర్ నెల రావాల్సిన వేతనం 27,000/-వేల రూపాయలు అతను ఎంత అడిగినా ఏదో ఒకటి చెప్పి అతనికి డబ్బులు ఇవ్వకుండా మాయమాటలు ఓనర్ నవీన్ రెడ్డి చెప్పి పంపించేవారు... అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తోటి డ్రైవర్లను అడిగి తెలుసుకుని శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం దగ్గరికి వెళ్లి అతనికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు.. వెంటనే స్పందించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి హుటాహుటిన.. కేఎన్ఆర్ రెడీమిక్స్ యజమాన్యం ఓనర్ నవీన్ రెడ్డి తో మాట్లాడి డ్రైవర్ సోనుకు రావాల్సిన 27,000/- రూపాయల వేతనం మొత్తం సోను కు ఇప్పించారు..కార్మికుల పక్షాన నిలిచి సమస్య పరిష్కరించిన రవి ని సోను అతని కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, నర్సింగ్, సిపిఐ చారి, తల్వార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొంగేరి కృష్ణ మాదిగ సస్పెన్షన్



**సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి** // సంగారెడ్డి, జిల్లా ఇస్నాపూర్‌కు చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొంగేరి కృష్ణ మాదిగను సంస్థ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం, సంస్థ క్రమశిక్షణా నియమాలను పాటించకపోవడం, ఉద్యమ కార్యక్రమాల్లో సంస్థ నిర్ణయాలకు భిన్నంగా వ్యవహరించడం వంటి కారణాలతో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా కొంగేరి కృష్ణ మాదిగను జిల్లా కమిటీ సభ్యత్వం నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇకపై కొంగేరి కృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ (వీ=రూ) మరియు ఎమ్మెస్పీ (మీరా) సంస్థలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంస్థ కార్యకర్తలు, నాయకులు ఆయనతో అధికారికంగా ఎలాంటి సంబంధాలు కొనసాగించవద్దని సూచించారు.ఈ నిర్ణయం సంస్థ నియమ నిబంధనల ప్రకారం తీసుకున్నట్లు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ,ఎమ్మార్పి ఎస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మరియు,ఎం యస్ పి, రాష్ట్ర నాయకులు ,పొట్టోల వెంకటేశం మాదిగ ,తెలిపారు.

# సంగారెడ్డిలో ఎస్ఐఆర్ పై బూత్ లెవెల్ ఏజెంట్ ల సమావేశం










**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమానికి హాజరైన టి పి సి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ టీజీఐఐసి నిర్మలా జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టిపి సి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కామెంట్స్23న ఆందోల్ లో మీనాక్షి నటరాజన్ తో కలిసి సార్ పై మరో సమావేశం ఉంటుంది మనదేశం యావత్తు ప్రపంచంలో ప్రజాస్వామ్యం కలిగిన దేశం 2002లో ప్రక్రియ పారదర్శకంగా జరిగిందిజీఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ మాత్రం వాళ్ళకి ఓటు పడవు అన్న ఓట్లను తొలగిస్తుందిచీఫ్ ఎలక్షన్ కమిషన్ బిజెపికి తొత్తుగా మారిందిమతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుంది బెంగాల్ లో ఎస్ ఐ ఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారులో దామోదర రాజనర్సింహ జగ్గారెడ్డి నా ఓటు గల్లంతు అయిన ఆశ్చర్యం లేదు మా ఓట్లు క్షేమంగా ఉండాలంటే బి ఎల్ ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందితెలంగాణ ఎందుకు ఇవ్వాలో సోనియాగాంధీ కి చెప్పి ఒప్పించిన నాయకుడు దామోదర రాజనర్సింహ రాజకీయాల్లో దామోదర నాకు ఓనమాలు నేర్పించారు ఈ దేశంలో అతికొద్ది నిజాయితీ పనుల్లో ఒకరు మీనాక్షి నటరాజన్అకారణంగా ఆమె నామినేషనతిరస్కరించారుబిజెపి వాళ్ళకి కనికరం లేదు నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బిజెపి నేతలు అనుకుంటున్నారు మీకంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారుమోడీ అమిత్ షా లు ఎంతా అధికారం శాశ్వతం అనుకుంటే వారు మూర్ఖులేదేవుళ్ళకు ఎవరు వ్యతిరేకం కాదు కానీ దేవుడి పేరు చెప్పనిదే బిజెపి వాళ్లకు ఓట్లు పడవుజై శ్రీరామ్ అనే పదం అందరికి వరిస్తుందిజగ్గారెడ్డి ఏడాదిలో అనేకసార్లు పూజలు చేస్తారుకానీ దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే వాళ్ళం మేము కాదు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారుఈ దేశాన్ని ఎవరు రక్షించరు మనమే రక్షించుకోవాలి మతం పేరుతో ప్రజలు ఓట్లు వేయరుకేసీఆర్ ఉద్యమంలో ఉన్నాడు ఆయనపై మాకు గౌరవం ఉందిపదేళ్ల అధికారంలో ఉన్న 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదుమేము ఇప్పటి వరకు 80 వేల ఉద్యోగాలు ఇచ్చాము డబుల్ బెడ్ రూంలపేరుతో మోసం చేస్తేమేము ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము కేసీఆర్ హయాంలో ప్రయివేటు ఆస్పత్రులు బాగుపడ్డాయి కాంగ్రెస్ హయాంలో పి హెచ్ ఎస్ నుంచి నిమ్స్ వరకు ప్రక్షాళన చేశాం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ కళ్యాణ్ అన్నాడు పవన్ వెనుక బిజేపి ఉంది. కమలం పార్టీ ఆడించినట్టేపవన్ ఆడుతున్నారు మీ సానుభూతి మాకేం అవసరం లేదుమీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కౌంటర్ సీఎం రేవంత్ అన్ని తప్పులు మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి చెబుతున్నారుఈ 12 ఏళ్ళల్లో మీరు ఎం చేశారో చిట్టా ఇవ్వండి కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాలికేంద్ర ప్రభుత్వం విభజన హామీలని ఇప్పటివరకు నెరవేర్చలేదుమీరు సబర్మతి కట్టుకోవచ్చుమేము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వీటికి సమాధానం చెప్పాలిఓ వైపు బిజెపి మరో వైపు బి ఆర్ ఎస్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు.

# అన్నా-అక్క మెంటార్‌షిప్‌కు సిద్ధమైన డిగ్రీ విద్యార్థులు

**డిజిటల్ లిటరసీ, ఏఐపై ప్రత్యేక శిక్షణ..**

**జూలై 1 నుంచి పాఠశాలల్లో బోధన.**






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ టౌన్:-** పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యత, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై అవగాహన పెంపొందించేందుకు విద్యాశాఖ చేపట్టిన 'అన్నా-అక్క మెంటార్‌షిప్' కార్యక్రమంలో భాగంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులను ట్రైనర్లుగా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ నియమించిన మాస్టర్ ట్రైనర్ కె. చంద్రకళ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లిటరసీ అంశాలపై బోధన విధానాలు, పాఠ్యాంశాలు, ప్రదర్శన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నోడల్ ఫ్యాకల్టీగా ఎంపికైన అధ్యాపకులకు కూడా ప్రత్యేక మార్గదర్శకత్వం అందించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ మాట్లాడుతూ.. శిక్షణ పొందిన విద్యార్థులు జూలై 1 నుంచి ఎంపిక చేసిన పాఠశాలల్లో 15 రోజులపాటు సుమారు 30 గంటల శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యతతో పాటు కృత్రిమ మేధస్సుపై అవగాహన పెరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో నోడల్ ఫ్యాకల్టీ డా. తిరుమల రెడ్డి, బి. శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డా. నిదర్శిని, స్వాతి, నవీన్ కుమార్, కిరణ్ కుమార్, డా. సుధారాణి పాల్గొన్నారు.

# మందుముల పరమేశ్వర్ రెడ్డి కృషి తో పద్మశాలి టౌన్షిప్ లో త్రాగునీటి రిజర్వాయర్,అంతర్గత త్రాగునీటి వసతికి అడుగులు

## -పద్మశాలి టౌన్షిప్ లో జలమండలి ఈడి పంకజం పర్యటన.





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం పద్మశాలి టౌన్షిప్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల తో కలిసి జలమండలి ఈ డి పంకజం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ-పద్మశాలి టౌన్షిప్ లో రిజర్వాయర్ ఏర్పాటుకు మరియు అంతర్గత త్రాగునీటి పైప్లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ వరకు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తామని తద్వారా త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజు పాకాల, మేడ్చల్ జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్ బేగ్,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఏఎస్ రావు నగర్-కాప్రా డివిజన్ల కాంగ్రెస్ నాయకులు అల్లురయ్య, పెద్ది శ్రీనివాస్, తన్నీరు శ్రీహరి, జి సత్యనారాయణ,ముర్తుజా,సందీప్ గౌడ్, నర్సింహా, నాగేశ్వర్ రావ్, ఉమేష్, భరత్ తదితరులు మరియు పద్మశాలి టౌన్షిప్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాండాల అనురాధ యాదగిరి గౌడ్ , దీప అరవింద్, నవనీత పున్న, దొంత మాధవి, సునీత, సాహితీ, ప్రియాంక, వనజ, శ్రీదేవి, పోలీస్ లక్ష్మీ, టీచర్ లక్ష్మీ, శైలజ, కవిత, నాగమణి, నారా జనార్దన్, దొంత శ్రీనివాస్, విజయ్, నర్సింహా గౌడ్ , కరుణాకర్, రజినీకాంత్, జయకర్, పలది శ్రీనివాస్, సుభాష్, వేముల కృష్ణ, మధుసూదన్, వంశీ, శ్రీనివాస్ వర్మ,రాజేష్, జయకర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదలలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ నెల 19న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉషన్న రాజు ముదిరాజ్, మసిరెడ్డిపల్లి ఆంజనేయులు ముదిరాజ్, నల్తూరి సాయి ముదిరాజ్, కుంటి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషి, ఇదివరకే సొంత భవనం ఏర్పాటు మందుముల రజిత పరమేశ్వర్, రెడ్డి






**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ సిటిజన్స్ సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తున్నారని గుర్తు చేశారు.ఉప్పల్ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.సీనియర్ సిటిజన్స్ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఉప్పల్ లో ఉన్న సీనియర్ సిటిజన్స్ కోసం స్థలాన్ని కేటాయించడంతో పాటు భవనాన్ని సైతం నిర్మాణం చేసి ఇచ్చామన్నారు. రానున్న కాలంలో సీనియర్ సిటిజన్స్ కోసం పని చేసేందుకు, అన్ని వేళల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గోల్డెన్ బర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి , మనోహర్ ,సంయుక్త కార్యదర్శిలు నరసింహారెడ్డి, లింగారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్యూరిటీలు విజయ రావు , సల్ల మల్లారెడ్డి, సలహాదారు, మేకల వెంక రెడ్డి , షమీర్పేట్ యాది రెడ్డి , షమీర్పేట్ ధర్మ రెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి,శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ రావు, మెంబర్స్, మందుముల అంజి రెడ్డి, లక్ష్మీనరసయ్య, పాండురంగమ్మ , వీరేశం , కుమార స్వామి , రామయ్య గౌడ్, ఐలయ్య , స్నేహ, కృష్ణారెడ్డి, బుచ్చి రెడ్డి , బిక్షపతి, రఘురామయ్య, నారాయణ, పాపి రెడ్డి , సత్యనారాయణ, రామ్ రెడ్డి , వెంకటేశ్వర , వెంకటమ్మ , సుశీల, సంధ్య రేఖ శ్రీవాణి, ఇందిరా, స్వరూపారాణి, అనసూయ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, కర్ణాకర్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి,బజార్ నవీన్, ప్రశాంత్ రెడ్డి, రంగుల శేఖర్, పాల్గొన్నారు.

# అడ్డగోలు ధరలతో ప్రజలపై భారీ భారం

- భూముల మార్కెట్ విలువల పెంపుపై ఆగ్రహం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను అమాంతం పెంచి ప్రజలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సీజీఆర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని భూముల మార్కెట్ విలువలను 25 శాతం నుంచి 100 శాతం వరకు పెంచడం దారుణమని మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక్కసారిగా ఇంత భారీ పెంపు చేపట్టడం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనని పేర్కొన్నారు. భూముల కొనుగోలు, విక్రయాలతో పాటు రిజిస్ట్రేషన్లపై కూడా అదనపు భారం పడుతుందని తెలిపారు.పేద, మధ్యతరగతి ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం మరింత కష్టతరంగా మారుతుందని, రైతులు భూముల కొనుగోళ్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను పక్కనపెట్టి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం కొత్త భారాలు మోపడం సమంజసం కాదని పేర్కొన్నారు. భూముల మార్కెట్ విలువల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డాన్స్ పోటీల్లో డి.ఎస్.ఎస్.పి విద్యార్థుల సత్తా

- రాష్ట్రస్థాయి పోటీల్లో పలు బహుమతుల కైవసం
- గుమ్మడిదలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులు
- అభినందించిన రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి
- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండలానికి చెందిన డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి పలు బహుమతులు సాధించారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకుని గుమ్మడిదలకు గుర్తింపు తీసుకువచ్చారు. ముఖ్యంగా క్లాసికల్ డాన్స్ విభాగంలోనూ ద్వితీయ బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది. అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. కఠోర సాధన, పట్టుదలతో రాష్ట్రస్థాయిలో విజయాలు నమోదు చేసి అకాడమీ ప్రతిష్ఠను మరింత పెంచారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు కళారంగంలోనూ రాణించడం ఆనందదాయకమని, తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. డి.ఎస్.ఎస్.పి డ్యాన్స్ అకాడమీ మాస్టర్ శివ శిక్షణలో విద్యార్థులు సాధిస్తున్న విజయాలు అభినందనీయమని పేర్కొన్నారు. పోటీల్లో ఏ. యశస్విని, ఆకాంక్ష, హరిప్రియ, యశ్మిత, అనన్యలు ప్రథమ బహుమతులు సాధించగా, వరుణ్, సాయి, అశ్వత్, గణేష్, సిద్ధులు ద్వితీయ బహుమతులు అందుకున్నారు. అక్షయ, రుచిత, వర్షితలు తృతీయ బహుమతులు దక్కించుకోగా, క్లాసికల్ డాన్స్ విభాగంలో విద్య ద్వితీయ బహుమతి సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. విజేతలను తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

# దమ్మాయిగూడలో తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర కార్మిక సంఘాల కార్యాలయ ఘన ప్రారంభోత్సవం లో ముప్పు రామారావు.!





**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మాయిగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం ఈ రోజు అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముప్పా రామారావు ముఖ్య అతిథిగా హాజరై, కార్యాలయాన్ని ప్రారంభించి, సంఘం సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు అండగా నిలవడం మరియు వారి సంక్షేమాన్ని చూడటం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు. కార్మిక సంఘానికి తన మద్దతును తెలియజేస్తూ, ముప్పు రామారావు నేటి భోజన ఖర్చులు మరియు కార్యాలయ మొదటి నెల అద్దె చెల్లింపు కోసం రూ. 10,000/- విరాళంగా అందించారు. కార్మిక వర్గానికి నిరంతరం ప్రోత్సాహాన్ని మరియు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ముప్పా రామారావు కి, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు మరియు స్థానిక నాయకులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దమ్మాయిగూడ , కాప్రా ప్రజా ప్రతినిధులు నాయకులు, పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషి చేస్తా - బండారి లక్ష్మారెడ్డి

-శ్రీనివాస్ నగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక పాల్గొన్నా సోమశేఖర్ రెడ్డి.



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నాగర్ లో సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్,16 అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డితో పాటు మంగళవారం లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులని, సమాజాన్ని సరైన దారిలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా శ్రీనివాస్ నగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం 2026--2028 సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గూడూరు సుదర్శన్ రెడ్డి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా వి. సుభాష్ చంద్రబోస్, ఈసీ ఆదినారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మరోజు నర్సింహాచారి, సంయుక్త కార్యదర్శులుగా పి. రాములు గౌడ్, కె. కుటుంబరావు, కోశాధికారిగా ఎం. వెంకట సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎస్. శ్రీనివాస్ గుప్తా, టి. శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ కార్యవర్గాన్ని కాలనీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ (నాగు) నామినేట్ చేయగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపి ఎన్నిక చేశారు. నూతన కార్యవర్గం సీనియర్ సిటిజన్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నప్రధాన పరిశోధకురాలు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్డ్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.'టమాటా మొక్కల వ్యాధికారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు' అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా బేగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయోకెమిస్ట్రీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాలను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి, గరిష్టంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు.సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ, శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనంలో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ

ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ ర్అతీబజూఝుఏస్త్రఝుఎ.వసబకు, ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

# స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటిన బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ లో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అధ్యక్షతన భారతి నగర్ డివిజన్ అధ్యక్షురాలు రజిని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏండ్ల సుపరిపాలన సందర్భంగా భారతి నగర్ డివిజన్ లో స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర మొక్క నాటారు. భారతి నగర్ డివిజన్ లో ఉన్న బస్తి దవాఖాన ను సందర్శించి మెరుగైన వైద్యం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో భారతి నగర్ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి,భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు రజిని సీనియర్ నాయకులు నందరెడ్డి, కృష్ణ మూర్తి, లక్ష్మణ్ గౌడ్ ,శరత్ రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వరి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు చోరీపై కాంగ్రెస్ శ్రేణులు నిఘా పెట్టాలి- కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు, సంగారెడ్డిలో కాంగ్రెస్ బీఎల్ఎలకు సర్ పై అవగాహన కార్యక్రమం. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి దామోదర.పటాన్‌చెరు నియోజకవర్గంలో జరుగుతున్న కుట్రపూరిత ఓటు చోరీపై కాంగ్రెస్ శ్రేణులు నిఘా పెట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడటవే ధ్యేయంగా పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పటాన్ చెరులో పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగిన సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రి దామోదర రాజా నరసింహ, ఎంపీ సురేష్ షెట్కర్,ఎం ఎల్ ఏ సంజీవ రెడ్డి, మాజీ ఎం ఎల్ ఏ జగ్గారెడ్డి, చైర్మన్ ఫయీం, గాలి అనిల్ కుమార్ గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పాటి చౌరస్తాలోని ఎస్.వి.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన "ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల ప్రక్రియ అవగాహన సదస్సు"కు టిజిఐఐసి చైర్మన్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్, మెదక్ పార్లమెంట్ పరిశీలకుడు ప్రీతం, పటాన్ చెరు నియోజకవర్గ పరిశీలకుడు దయాకర్ తో పాటు నీలం మధు హాజరై ప్రసంగించారు.అంతకుముందు టిపిసిసి నుంచి హాజరైన మెదక్ పార్లమెంట్ పరిశీలకులు ప్రీతంతో పాటు పలువురు కార్యకర్తలకు ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాలలో, పార్టీ సానుభూతిపరుల ఓట్లను అక్రమంగా, కుట్రపూరితంగా తొలగించే అవకాశముందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది సామాన్యుడి ఆయుధమని, అలాంటి ఓటును దొంగిలించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అక్రమ తొలగింపులను అడ్డుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కుకు అర్హులైన 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఫారం-6 ద్వారా ఓటర్లుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.సదస్సుకు అధ్యక్షత వహించిన నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్స్ లతో కలిసి సమన్వయంతో పనిచేయాలని, ఓటు చోరీకి పాల్పడే అక్రమార్కుల ఆట కట్టించాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎగురవేయడానికి ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# అతి త్వరలో ముత్తంగిలో అంబేద్కర్ భవన నిర్మాణం - పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** త్వరలో ముత్తంగి గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించబోతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తంగి గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని ఎంక చెరువు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలానికి పరిశీలించారు. గ్రామ ప్రజలందరి ఆమోదంతో 200 గజాల స్థలంలో అన్ని వసతులతో భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఇ రామారావు, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన వెంకటేష్ గౌడ్

**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంషిగూడ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లో యాభై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, ధాతి రమేష్, నిరంజన్, నాగేష్ గౌడ్, మల్లేష్, రాజు గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానం

## – మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ నెల 19న నిర్వహించనున్న ప్రారంభోత్సవ వేడుకకు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సంఘం సభ్యులు కుంటి రవి, ఉషన్న రాజు, నల్తూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి శేషవస్త్రాలు కప్పి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.



# మానవత్వానికి మరో నిర్వచనం -- ఎండిఆర్ ఫౌండేషన్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు బస్టాండ్ సమీపంలో జీవనం సాగిస్తున్న ఓ వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల సమాచారంతో పోలీసులు స్పందించి, మూడు రోజుల పాటు బంధువుల కోసం ప్రయత్నించినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదు. అలాంటి సమయంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ మరోసారి మానవత్వాన్ని చాటింది. అనాధగా మిగిలిపోయిన ఆ వృద్ధుడికి అన్ని సంప్రదాయాలు పాటిస్తూ గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. జీవించి ఉన్నప్పుడు చేయూత అవసరం... చివరి క్షణాల్లో గౌరవం అవసరం. సమాజం మరిచిపోయిన వారిని కూడా మనుషులుగానే చూసే బాధ్యతను వీణ= ఫౌండేషన్ తన సేవల ద్వారా నిరూపిస్తోంది. ఎవరు చేయని చోట చేయూత... ఎవరు గుర్తించని జీవితానికి గౌరవం... ఎవరు నిలవని చోట మానవత్వం నిలబెట్టడం... ఇదే ఫౌండేషన్ ప్రత్యేకత. ప్రతి అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించడం కేవలం సేవ కాదు, అది ఒక మనిషి గౌరవాన్ని కాపాడే పవిత్ర కర్తవ్యం.

# ముదిరాజ్ భవన ప్రారంభోత్సవానికి గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదలలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ నెల 19న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ సంఘం అధ్యక్షుడు కుంటి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం భవన ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉషన్న రాజు ముదిరాజ్, మసిరెడ్డిపల్లి ఆంజనేయులు ముదిరాజ్, నల్తూరి సాయి ముదిరాజ్, కుంటి రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# సమిష్టి కృషి తో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు, గంగారాం చెరువు ఇన్ లెట్ మరియు మరియు వాటర్ లాగింగ్ పాయింట్ల సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి . ఆనంద్ హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ (తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య) చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి జవీజ కమిషనర్ సృజన, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ (సిపి) శ్రీ రమేష్ రెడ్డి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ మాలెంపాటి జోనల్ కమిషనర్ శ్రీ మయాంక్ సింగ్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, డీసీపీ రీతి రాజ్, ఐజ శ్రీ బాలకృష్ణ, డీసీ శ్రీమతి శశిరేఖ, తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి సియంసి ఇంజనీరింగ్ విభాగం మరియు ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం, ట్రాఫిక్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం మరియు ఇరిగేషన్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, సమిష్టి కృషి తో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, సమస్యతమకమైన, లోతట్టు వర్షపు నీటి నిల్వ ప్రాంతల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని , వాటర్ లాగింగ్ పాయింట్ల పై శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఇన్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన, చెత్త చెదరం వచ్చి చేరడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, వరద నీరు సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని , ఇన్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీల వాసులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వర్షాకాలంలో కాలనీలు ముంపుకు గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వరద నీరు సాఫీగా సాగేలా చూడలని, ముంపు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా ఇన్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని , అవసరమున్న చోట మ్యాన్ హెల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి చెరువు కు వెళ్లే ఇన్ లెట్ లను మరియు ఔట్ లెట్ ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , ఇన్ లెట్ లో చెత్త చెదారం పెరుకపోకుండా ,వర్షపు నీరు సాఫీగా సాగేలా చూడలని, నాలల పై అక్రమ నిర్మాణాలను తొలగించాలని, నాలలు ఎవరైనా అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ,నాలలను అక్రమిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు అని , పూర్తి స్థాయిలో నాలల ప్రక్షాళన జరగాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన నాలలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీల వాసులకు, ప్రజలకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని ాజ చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, జవీజ ఇంజనీరింగ్, ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్, ట్రాఫిక్, టౌన్ ప్లానింగ్ విభాగం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బండి రమేష్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణాకార్యక్రమం

**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం కూకట్‌పల్లి వై జంక్షన్ ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో బూత్ లెవల్ ఏజెంట్లకు ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ. జనరల్ సెక్రటరీ సతీష్ సావంత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వజ్రెష్ యాదవ్, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ తెలంగాణ బ్రాహ్మణ సంఘం వైస్ చైర్మన్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ , టిపిసిసి. అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు , పటోళ్ళ నాగిరెడ్డి , మార్కెట్ కమిటి చైర్మన్ పుష్పా రెడ్డి, హాజరై బీఎల్ఏ.లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం శిక్షణ శిబిరం ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడటం, అక్రమాలు జరగకుండా అప్రమత్తంగా ఉండటం, ప్రతి ఇంటికి చేరుకుని ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ముందు ఉంటుందని అందుకే లోక్ సభ ప్రతి పక్ష నాయకులు కాంగ్రెస్ పార్టి అగ్ర నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి టిపిసిసి. అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం ద్వారా బీఎల్ఏ.లు మరింత సమర్ధవంతంగా పనిచేసి, ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి బీఎల్ఏ కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంచేసి రాబోయే కార్పొరేషన్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి జండా ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, నాయకులు, మైనారిటీ నాయకులు,ఎస్ సీ. సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు , కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# అతి చిన్న వయసులో కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన బాల ప్రతిభ -- కుటుంబ సభ్యులు, గురువుల హర్షం



**కంది వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రానికి చెందిన మన్నే మల్లేష్ సుష్మ గార్ల కుమారుడు మన్నే రిత్విక్. 9 సంవత్సరాల వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచిన కరాటేలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లాక్ బెల్ట్ సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. సాధారణంగా కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించడానికి కరాటే గ్రాండ్ మాస్టర్ వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ పోచయ్య గారి ఆధ్వర్యంలో 4సంవత్సరాల పాటు శిక్షణ తీసుకొని కఠిన సాధన, క్రమశిక్షణ, శారీరక మరియు మానసిక దృఢత్వం అలాంటి ఘనతను అతి చిన్న వయసులోనే సాధించడం విశేషంగా నిలిచింది. రిత్విక్ చిన్నప్పటి నుంచే కరాటేపై ఆసక్తి కనబరిచిన ఈ బాల ప్రతిభ, తన గురువుల పర్యవేక్షణలో నిరంతరం సాధన చేస్తూ వివిధ పోటీల్లో పాల్గొని అనేక విజయాలను సొంతం చేసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ ఇప్పుడు బ్లాక్ బెల్ట్‌ను అందుకొని తన కుటుంబానికి, పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా కరాటే శిక్షకులు మాట్లాడుతూ, "చిన్న వయసులోనే బ్లాక్ బెల్ట్ సాధించడం సాధారణ విషయం కాదు. ఇది విద్యార్థి కృషి, అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనం. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. విద్యార్థి సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ ఘనత మరెందరో చిన్నారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

